

తెగ తాగేశారు..!


కర్నూలు అర్బన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతూ సంబరాలు జోరుగా సాగాయి. అర్ధరాత్రి ఎటు చూసినా బాణసంచాలు కాలుస్తూ యువకులు చేసిన సందడి అంతా ఇంతా కాదు. కొందరు మాత్రం ఇండ్లకే పరిమితమై ఫుల్‌గా లాగిస్తే, మరికొందరు మాత్రం ఫుల్ కిక్కులో బైక్స్ రైడ్ చేసి పోలీసులకు పట్టుబడ్డారు. న్యూ ఇయర్ ఏమో కానీ, మద్యం కొనుగోళ్లు మాత్రం రికార్డు స్థాయిలో సాగాయి. న్యూ ఇయర్ వేడుకల్లో మందుబాబులు పండుగ చేసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల వ్యాప్తంగా డిసెంబరు 31 ఒక్క రోజే రూ.11.5 కోట్ల మేర లిక్కర్ అమ్మకాలు జరిగాయి. మద్యం ప్రియులు ముందుగానే పెద్ద ప్లాన్ వేసి, పార్టీలు జోరుగా సాగించారు. అధికంగా బీరు బాటిళ్ల కొనుగోళ్లకు మద్యం ప్రియులు ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. మందుబాబులు రికార్డు స్థాయిలో కొనుగోళ్లు చేయడంతో ఎక్సైజ్ శాఖకు భారీగానే ఆదాయం వచ్చింది.


కర్నూలులోని ఎస్‌ఆర్‌పేటలోని ఓ వైన్‌షాపు దగ్గర గుమిగూడిన మద్యంప్రియులు

- 24 గంటల్లో రూ.11.5 కోట్ల బిజినెస్
- మద్యం దుకాణాలు, బార్లు కిటకిట
- రికార్డు స్థాయిలో లిక్కర్ అమ్మకాలు
- హుషారుగా న్యూ ఇయర్ సంబరాలు

మంగళవారం నూతన సంవత్సర వేడుకల కోసం మద్యం అమ్మకాలను ఎక్సైజ్ శాఖ అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలను తెరిచేందుకు అనుమతి ఇవ్వడంతో దుకాణాల వద్ద మద్యం కోసం యువత, ఇతర వర్గాలతో కిక్కిరిసి కనిపించింది. రాష్ట్రంలో ఐదేళ్ల తర్వాత కొత్త మద్యం పాలసీ అమలు కావడంతో మందుబాబులకు మద్యం తక్కువ ధరల్లో ఎక్కడ పడితే అక్కడి లభ్యమైంది. కూటమి ప్రభుత్వంలో ధరలు తగ్గడంతో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లే మందు బాబులు జిల్లాలోని మద్యం షాపులు, బార్లను ఆశ్రయించారు. ఫలితంగా మద్యం వ్యాపారులు జోరుగా వ్యాపారాలు జగడంతో మద్యం బాబులకు అవసరమైన బ్రాండ్లను అందుబాటులో ఉంచారు. నూతన సంవత్సర వేడుకలు ఘనంగా చేసుకున్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి వరకు మద్యం ఏరులై పారింది. మధ్యాహ్నం నుంచే మద్యం దుకాణాల వద్ద క్యూలో నిలబడి మద్యం బాటిళ్లను కొనుగోలు చేస్తూ కనిపించారు. ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది భారీగానే మద్యం అమ్మకాలు జరిపినట్లు ఎక్సైజ్ అధికారుల రికార్డులు చెబుతున్నాయి.





● అమ్మకాలతో దుకాణాలు..కిటకిట..

కర్నూలు జిల్లాలో 204 దుకాణాలు, 49 బార్ల ద్వారా రూ. 11.50 కోట్ల మద్యం వ్యాపారం జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. కర్నూలు జిల్లాలో 99 దుకాణాలు, 27 బార్ల రూ.6.30 కోట్ల అమ్మకాలు జరగ్గా, నంద్యాల జిల్లాలో 105 మద్యం దుకాణాలు, 22 బార్ల ద్వారా రూ.5.20 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. మద్యం దుకాణాలను కొత్త మద్యం పాలసీలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 204 దుకాణాలు టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేట్ వ్యాపారులకు అమ్మకాలను కట్టబెట్టింది. గత ఏడాది అప్పటి వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో 192 దుకాణాల ద్వారా మద్యం అమ్మకాలను ప్రభుత్వమే ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి సాగించింది. 2023 డిసెంబరు 31వ తేదీ రూ.7.33 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది ప్రైవేట్ మద్యం అమ్మకాల ద్వారా భారీ ఎత్తున అమ్మకాలు జరిగాయి. నంద్యాల, ఆదోని, డోన్, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, ఆత్మకూరు పట్టణాల్లో కూడా గతంలో కంటే అమ్మకాలు భారిగా జరిగాయి. ఇక బార్లు కూడా కిక్కిరిసి కనిపించాయి. ఉమ్మడి జిల్లాలోని 49 బార్లలో కూడా రాత్రి అమ్మకాలు జోరుగా సాగాయి.

● మందుబాబుల హల్‌చల్!

జిల్లాలోని నగరంతో పాటు పట్టణాలు, మండల కేంద్రాల్లో నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. కర్నూలు నగరంలో మందుబాబులు తప్పతాగి చిందులేశారు. రోడ్లపై బైక్‌లతో చక్కర్లు కొట్టారు. బైక్‌ల సైలెన్సర్లను తొలగించి రైజ్ చేస్తూ భారీ శబ్దాలతో కేకలు వేస్తూ కనిపించారు. బాణసంచా పేలుస్తూ వేడుకలు నిర్వహించుకున్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు పోలీసుల ఆంక్షలు అమలులో ఉన్నప్పటికీ యువత పట్టించుకోలేదు. కర్నూలు నగరంలోని కొత్త బస్టాండ్ నుంచి బళ్లారి వెళ్లే రహదారి, వెంకటరమణ కాలనీ, పాత బస్తీ, నంద్యాల చెక్ పోస్టు పరిధిలోని జోహరాపురం రోడ్డులో యువత చిందులేస్తూ, బైక్‌లపై విన్యాసాలు చేశారు. అయితే పలు చోట్ల ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి కొందరు గాయాలపాలయ్యారు.




నగరంలోని ఓ వైన్‌షాపు దగ్గర మద్యం కోసం ఇలా..

అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

● 'కుడా' చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి


'కుడా' చైర్మన్‌కు, టీడీపీ జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కర్నూలు అర్బన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో కుడా చైర్మన్ సోమిశెట్టి, రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరరావులకు పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భగా తిక్కారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తాము నిర్దేశించుకున్న లక్ష్యాలకు చెరువ కావాలని, ప్రతి ఒక్కరూ విజయం సాధించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సత్రం రామక్రిష్ణుడు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగేంద్ర, షేక్షవాలి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు కేంద్రం శుభవార్త

ఆర్థిక సాయం రూ.10 వేలకు పెంచుతూ నిర్ణయం



కర్నూలు అగ్రికల్చర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ నూతన సంవత్సర కానుకగా అన్నదాతలకు ఇప్పటిదాకా ఏడాదికి అందిస్తున్న రూ.6వేలను 10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. 2019 నుంచి మోదీ సర్కార్ ఏటా రైతులకు మూడు విడతల్లో రూ.6వేల పెట్టుబడి సాయాన్ని అందిస్తోంది. ఈ మొత్తాన్ని ఇప్పుడు రూ.10వేలకు పెంచుతున్నట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా తెలిపారు. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు వారి ఖాతాల్లో నేరుగా రూ.10వేలు జమ చేయనున్నట్లు ప్రకటించారు. గత నెల రెండో వారంలో పార్లమెంటరీ స్థాయి కమిటీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ఇస్తున్న రూ.6 వేలను రెట్టింపు చేయాలని కేంద్రానికి సిఫారసు చేసింది. ఆ నివేదికను కేంద్రం పరిశీలిస్తున్న తరుణంలోనే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి మొత్తాన్ని రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచుతూ ప్రధాని నిర్ణయం తీసుకోవడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2019 నుంచి అమలు చేస్తున్నారు. ఇప్పటి వరకు కేంద్రం 18 వాయిదాలు.. ఒక్కో వాయిదాకు రూ.2వేల చొప్పున రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తోంది. కొత్త ఏడాది ఫిబ్రవరిలో 19వ వాయిదా జమ కోసం రైతులు ఎదురు చూస్తున్న తరుణంలో ప్రధాని ప్రకటన వారిలో ఆనందోత్సాహాలు రేపింది. ఈ పథకం కింద కర్నూలు జిల్లాలో 2,34,853 మంది రైతులు, అదే విధంగా నంద్యాల జిల్లాలో 2.10 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు.

కొత్త సంవత్సర వేడుకలు

- అర్ధరాత్రి నుంచే ఆనందోత్సాహాల్లో యువత
- ప్రజా ప్రతినిధుల ఇళ్ల వద్ద అభిమానుల సందడి


జగన్నాథ గట్టుపై సెల్ఫీ తీసుకుంటున్న యువతులు


కారులో వెళ్తూ సందడి


కర్నూలులోని వాసవీనగర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


కర్నూలు సమీపంలోని జగన్నాథ గట్టుపై సందర్శకుల సందడి

కర్నూలు (కల్చరల్), జనవరి 1(ఆంధ్రజ్యోతి): తీపి, చేదు జ్ఞాపకాలను పంచి పెట్టిన 2024కు వీడ్కోలు పలుకుతూ, కోటి ఆశలు, కొంగొత్త ఊసులతో 2025 ఆంగ్లనామ సంవత్సరాన్ని జిల్లా వాసులు ఉత్సాహంగా స్వాగతించారు. కొత్త సంవత్సర ఆరంభ వేడుకలు జిల్లాలో బాగా సందడి చేశాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచే వివిధ ప్రాంతాల్లో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. రాత్రి 12 గంటలకు కేక్‌లు కట్‌చేసి, స్వీట్లు పంచుకుంటూ సంబరంగా కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించారు. వేర్వేరు ప్రాంతాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి పది గంటలనుంచి ఆట పాటలతో అర్ధరాత్రి వరకు సంబరాలు నిర్వహించి, అనంతరం కేక్‌లను కట్ చేసి పంపిణీ చేస్తూ 'హ్యాపీ న్యూ ఇయర్...వెల్‌కమ్ న్యూ ఇయర్' అంటూ పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కాగా బుధవారం కొత్త సంవత్సర ప్రారంభాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు. ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, సామాజిక స్వచ్ఛంద సంస్థలు, యోగ శిక్షణ కేంద్రాల్లో కేక్‌లను కట్‌చేసి, మిఠాయిలు పంపిణీ చేసి ఉత్సాహంగా కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించారు. అయితే భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాప దినాల కారణంగా జిల్లా అధికారులు ఈ వేడుకలకు దూరంగా ఉన్నారు. వివిధ పార్టీల ప్రజా ప్రతినిధుల ఇండ్ల వద్ద సందడి కొత్త సంవత్సర ఆరంభ వేడుకల సందడి కనిపించింది. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని కోరుతూ వివిధ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

● చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు...

కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ జిల్లాలోని అన్ని చర్చిలలో క్రైస్తవ మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో ఎలా సంతోషంగా జీవించాలో ఉద్బోధించారు. నగరంలో కోట్ల సర్కిల్ సమీపంలోని కోల్స్ సెంటీనియల్ బాప్టిస్టు చర్చి, పెద్దపార్కు సమీపంలోని సీఎస్‌ఐ చర్చి, ఐదు రోడ్లు కూడలి లోని రాక్‌వుడ్ చర్చి, శ్రీనివాసనగర్‌లోని స్టాంటన్ చర్చి, సి. క్యాంపులోని ప్రార్థన మందిరం, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని హోసన్న మందిరం, ఆర్‌సీఎం చర్చి, గుడ్ షప్పర్డ్ చర్చి, ఎలోహీమ్ చర్చి, షమ్మా చర్చిలతోపాటు పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, మత పెద్దలు దైవ సందేశాన్ని తెలియజేశారు.

మంత్రాలయంలో భక్తుల సందడి


భక్తులతో కిటకిటలాడుతున్న మధ్వమార్గ్ కారిడార్

మంత్రాలయం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో సందడిగా మారింది. 2024 ఏడాదికి వీడ్కోలు చెబుతూ 2025 నూతన ఏడాదికి ఆహ్వానం పలుకుతూ మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం వరకు భక్తులు సంబరాలు చేసుకున్నారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. చలిని సైతం లెక్కచేయకుండా మధ్వమార్గ్ కారిడారులో భక్తులు కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి కొత్త సంవత్సరానికి ఆహ్వానం కలికారు. నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

నేడు 17 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

కర్నూలు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురువారం 17 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. ఆదోని రెవెన్యూ డివిజన్‌లోని గోనెగండ్ల మండలం హెచ్. కైరవాడి, నందవరం మండలం రాయచోటి, ఎమ్మిగనూరు మండలం గార్లదిన్నె, కోసిగి మండలం కడిదొడ్డి, కౌతాళం మండలం బంటకుంట, సులికేరి గ్రామం, మంత్రాలయం మండలంలోని పరమాన్‌దొడ్డి, పెద్దకడుబూరు మండలం కంబాలదిన్నె, ఆదోని మండలంలోని మాత్రికి, హొళగుంద మండలం ముడటమాగి గ్రామం, కర్నూలు రెవెన్యూ డివిజన్‌లోని ఓర్వకల్లు మండలంలోని బొడ్డువానిపల్లె, కల్లూరు మండలం సల్కాపురం గ్రామం, వెల్దుర్తి మండలం గోవర్ధనగిరి, కర్నూలు రూరల్‌లోని నూతనపల్లి గ్రామం, పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లోని క్రిష్ణగిరి మండలం తాళ్లగోకులపాడు, ఆస్పరి మండలం శంకరబండ గ్రామం, ఆలూరు మండలం అగసగల్లు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.


'మూల్యం' నాటికలోని ఒక దృశ్యం

రాష్ట్ర స్థాయి నాటకోత్సవాలు ప్రారంభం

కర్నూలు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో బుధవారం రాత్రి రాష్ట్ర స్థాయి నాటకోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజు 'మూల్యం', 'జనరల్ బోగీలు' సాంఘిక నాటికలను ప్రదర్శించారు. 'ఈ నాటికలు ప్రేక్షకులను ఎంతగానో అలరింపజేశాయి.

7

బీఎస్ఎన్ఎల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● జనరల్ మేనేజర్ రమేష్

7

15,458 హెక్టార్లలో సూక్ష్మ సేద్యం లక్ష్యం

రాష్ట్ర స్థాయి నాటకోత్సవాలు ప్రారంభం



పత్తి ఓబులయ్యను సత్కరిస్తున్న డీఈవో శామ్యూల్ పాల్, సినీ నటుడు సుబ్బరాయశర్మ తదితరులు



జాతీయ నృత్య ప్రదర్శనల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

కర్నూలు కల్చరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కర్నూలు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి నాటకోత్సవాలు బుధవారం రాత్రి కన్నుల పండువగా ప్రారంభమయ్యారు. సామాజిక సమస్యలకు దర్పణమే సాంఘిక నాటకమని డీఈవో శామ్యూల్ పాల్ అన్నారు. సినీ నటుడు సుబ్బరాయ శర్మ మాట్లాడుతూ మూడు రోజుల పాటు కొనసాగే నాటకోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య, ప్రతిభ విద్యాసంస్థల అధినేత అరుణాచలం రెడ్డి మాట్లాడుతూ కర్నూలులో చాలా ఏళ్ల తర్వాత సాంఘిక నాటకాలు ప్రదర్శించి ప్రేక్షకులకు వినోదం పంచుతున్నాయని ప్రశంసించారు. టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్యను అతిథులు, కళాకారులు ఘనంగా సత్కరించారు. సినీ నటుడు గోపరాజు రమణ, కళాక్షేత్రం సభ్యులు మహ్మద్ మియా, ఇనాయతుల్లా, శ్రీనివాసరెడ్డి, రాముడు, సంగా ఆంజనేయులు, యాగంటీశ్వరప్ప పాల్గొన్నారు.

జాతీయ నృత్య ప్రదర్శనల పోస్టరు ఆవిష్కరణ

ఈనెల 10 నుంచి 12 వరకు టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనల పోస్టర్లను డీఈవో శామ్యూల్ పాల్, సినీ నటులు సుబ్బరాయశర్మ, గోపరాజు రమణ, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, కళాకారులు ఆవిష్కరించారు. కూచిపూడి నృత్య గురువు, కార్యక్రమ నిర్వాహకుడు కరీముల్లా మాట్లాడుతూ టీజీవీ కళాక్షేత్రంలో మూడు రోజుల పాటునిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అసాంతం అలరించిన నాటికలు

రాష్ట్ర స్థాయి నాటకోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రదర్శించిన 'మూల్యం', 'జనరల్ బోగీలు' నాటికలు ప్రేక్షకులను అసాంతం అలరింపజేశాయి. మూల్యం నాటికను సింహప్రసాద్ రాయగా, గోవాడ వెంకట్ దర్శకత్వం వహించారు. హైదరాబాదులోని గోవాడ క్రియేషన్స్ సంస్థ వారు ప్రదర్శించారు. ఈ నాటికలోని ఇతివృత్తం భార్య శరీరంపై భర్తకు సర్వహక్కులు ఉంటాయి, కానీ ఆమెను గుర్తించి గౌరవించకపోవడం చాలా అమానుషమని, మహిళ తన హక్కుల కోసం భర్తను ఎదిరించి న్యాయస్థానంలో తన హక్కులను సాధించుకోవడమే మూల్యమని ఈ నాటిక సందేశాత్మకంగా సాగుతుంది. ఇందులో పాత్రధారులుగా జ్యోతి రాజ్ భీశెట్టి, డాక్టర్ వెంకట్ గోవాడ, శివశంకర భాగిశాస్త్రి, టి. బాలగంగాధర్‌రావు, బి. స్వరాజ్‌కుమార్, ఎ. సంతోష్, సాధూ శ్యామ్‌ప్రసాద్ నటించి మెప్పించారు. రెండో నాటికగా ప్రదర్శించిన 'జనరల్ బోగీలు'ను పీటీ మాధవ్ రాయగా, గోపరాజు విజయ్ దర్శకత్వం వహించారు. గుంటూరులోని కొలకలూరు శ్రీసాయి ఆర్ట్స్ సంస్థ వారు ఈ నాటికను ప్రదర్శించారు. నాటకంలోని ఇతివృత్తం... రైలుబండిలోని జనరల్ బోగీలన్నీ కిక్కిరిసి ఉంటాయి. ప్రమాదమని తెలిసినా ఫుట్‌పాత్‌లపై నిలబడి ప్రయాణిస్తుంటారు. ఒకవేళ ప్రమాదం జరిగితే ఈ బోగీల్లో ప్రయాణించేవారి వివరాలు రైల్వేవారి దగ్గర ఉండవు. అందువల్ల రైలు ప్రమాదాల్లో మరణించే వారికి కుటుంబాలకు న్యాయం జరగదు. అలా సావిత్రమ్మ అనే మహిళ ఉత్తరాల ద్వారా ఉద్యమం ప్రారంభిస్తుంది. తన కొడుకు రైలు ప్రమాదంలో మరణించాడా లేదా తెలపాలని హైకోర్టును, ప్రజా ప్రతినిధులను ఆశ్రయిస్తారు. తన న్యాయ పోరాటంలో ఆమె కటకటాల పాలవుతుంది. అయినా ఆమె ఉద్యమం మాత్రం కొనసాగిస్తూనే ఉంటుంది. ఈ నాటికలో సురభి ప్రభావతి, ఎం.మధు, కె.నాగేశ్వరరావు, గోపరాజు విజయ్, పి. వినయ్ నటించి మెప్పించారు.

నేడు ప్రదర్శించే నాటికలు

గురువారం సాయంత్రం మొదటి ప్రదర్శనగా గుంటూరులోని అమరావతి ఆర్ట్స్ సంస్థ వారి 'చిగురు మేఘం', రెండో ప్రదర్శనగా గుంటూరుకు చెందిన అభినయాస్ సంస్థ వారి 'ఇది అతని సంతకం' నాటికలు ప్రదర్శిస్తున్నట్లు కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తెలిపారు. కార్యక్రమంలో సినీ, టీవీ నటుడు గోపరాజు రమణని సత్కరిస్తామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు హాజరవుతారని ఆయన తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● జనరల్ మేనేజర్ రమేష్



కర్నూలు న్యూసిటీ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): బీఎస్ఎన్ఎల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ జనరల్ మేనేజర్ జి.రమేష్ సూచించారు. బుధవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో వినూత్న ఆఫర్లు, సర్వీసులు అందుబాటులోకి వచ్చాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 210 ఓఎల్‌టీఈలతో సుమారు 16,400 భారత్ ఫైబర్ కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే మిషన్ 20కే నినాదంతో టెలికామ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 346 మొబైల్ టవర్లలో 303 టవర్లకు 4జీ సేవలు అందిస్తున్నామని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కె. రాజేశ్వరరావు, ఐఎఫ్ఏడీ శ్రీలత, ఏజీఎం (ఆపరేషన్) శ్రీనివాసరావు, ఏజీఎం (అడ్మిన్) వి.శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

15,458 హెక్టార్లలో సూక్ష్మ సేద్యం లక్ష్యం

● ఏపీఎంఐపీ పీడీ ఉమాదేవి


కర్నూలు అగ్రికల్చర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో 15,458 హెక్టార్లలో డ్రిప్పు పరికరాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని ఏపీఎంఐపీ పీడీ ఉమాదేవి తెలిపారు. కలెక్టరేట్‌లోని ఏపీఎంఐపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీడీ మాట్లాడారు. డ్రిప్పు పరికరాల ఏర్పాటు కోసం పెద్ద ఎత్తున రైతులు తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు 14,235 మంది రైతులు డ్రిప్పు కోసం దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ 2,618 మంది రైతులకు వారి పొలాల్లో డ్రిప్పు పరికరాలను ఏర్పాటు చేసేందుకు ఆమోదించారని తెలిపారు. 2,139.67 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రిప్పు పరికరాలను రైతుల పొలాల వద్దకు చేర్చినట్లు తెలిపారు. కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంత నియోజకవర్గాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటల సాగుకు సాగునీరు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీరందరికీ డ్రిప్పు సేద్యాన్ని అలవాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 90 శాతం రాయితీతో డ్రిప్పు పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని మార్చిలోపు చేరుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని పీడీ ఉమాదేవి తెలిపారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

పాణ్యం, జనవరి1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పిన్నాపురం పరిధిలో జరిగిన హత్య సంఘటనలో నిందితుడ్ని అరెస్టు చేసినట్లు పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2024 జనవరి 1 వతేదీన సోలార్ సంస్థ కార్మికుడు బీహార్‌కు చెందిన మహమ్మద్ సద్దాబ్ పెద్దగా సెల్‌ఫోన్‌లో పాటలు వింటుండగా అదే సంస్థలో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ బహ్రైచ్ జిల్లా షానవాజ్‌పూర్ కాలనీకి చెందిన రామ్‌సాగర్ సాహ్ని, మిహిపూర్వ టౌన్‌కు చెందిన రాజ్‌కిషోర్, సర్రాకాల గ్రామానికి చెందిన సంత్రామ్ గొడవకు దిగారన్నారు. మహమ్మద్ సద్దాబ్‌పై కర్రతో దాడికి పాల్పడడంతో తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. నిందితులపై హత్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలో రాజ్‌కిషోర్, సంత్రామ్‌లను 2024 జనవరి 20న అరెస్టు చేసినట్లు తెలిపారు. రామ్‌సాగర్‌సాహ్నిని ఆదివారం ఉత్తరప్రదేశ్ రిషియా పోలీసుస్టేషన్ పరిధిలో అరెస్టు చేసినట్లు తెలిపారు. మంగళవారం నిందితుడ్ని రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాషా, రఫీక్, పోలీసు సిబ్బంది నాగార్జున, గోపాల్ పాల్గొన్నారు.

నంది నాటక పోటీల్లో మార్పు రావాలి

● కర్నూలులో నాటకాలకు ఆదరణ ఉంది
● 300 పైగా చిత్రాల్లో నటించే అవకాశం కలిగింది
● ప్రముఖ సినీ, రంగస్థల నటుడు సుబ్బరాయశర్మ



కర్నూలు కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నంది నాటక పోటీల నిర్వహణ గత ప్రభుత్వ హయాంలో అభాసుపాలైందని, నాటక ప్రదర్శనలకు ముందు స్క్రూటినీ (ముందస్తు పరిశీలన) టెస్టు లేకుండా ఎంపిక చేయడం సరైంది కాదని ప్రముఖ సినీ, రంగస్థల నటుడు సుబ్బరాయ శర్మ అభిప్రాయపడ్డారు. అలాగే కర్నూలులో నాటక ప్రదర్శనలకు మంచి ఆదరణ ఉందని, ఆ నేపథ్యంలోనే తమ సంస్థ ద్వారా మూడు రోజుల నాటక ప్రదర్శనలు టీజీవీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. అలాగే 300 పైగా తెలుగు చలన చిత్రాలు, వందకు పైగా అనేక టీవీ సీరియళ్లలో నటించానని చెప్పుకొచ్చారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి నాటకోత్సవాలు ఆరంభమయ్యాయి. ఈ సందర్భంగా కర్నూలుకు విచ్చేసిన సుబ్బరాయశర్మ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే...

● బాలనటుడిగా రంగస్థల ప్రస్థానం ఆరంభం...

నా రంగస్థల ప్రస్థానం 1960లో బాలనటుడిగా ప్రారంభమైంది. థర్డ్‌ఫాం చదువుతున్న నేను 'మొద్దబ్బాయ్' అనే నాటికలో వేషం వేశాను. అలా ఆసక్తి పెరిగి సాంఘిక నాటకాల్లో వివిధ పాత్రలు ధరించేవాడిని. అలాగే 1975లో రేడియో నాటకల్లోనూ వివిధ పాత్రలు పోషించాను. 1977లో టీవీ అందుబాటులోకి వచ్చాక, 'ముచ్చట్లు' అనే పేరుతో తెలుగులో వచ్చే కార్యక్రమంలో నటించాను. తర్వాత ఈటీవీ ప్రారంభమయ్యాక 'శివ లీలలు', బాపుగారి 'శ్రీభాగవతం' వంటి సుదీర్ఘ సీరియళ్లలో నటించారు.

● సినిమాల్లో ప్రవేశం...

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు గారు తమ ఉషాకిరణ్ మూవీస్ నిర్మిస్తున్న 'మయూరి' చిత్రంలో నటించే అవకాశం కల్పించారు. అలా మొదలైన నా సినీ జీవిత ప్రస్థానం ఇప్పటికీ కొనసాగుతోంది. సుమారు 300 చిత్రాల్లో నటించాను. ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించే వీరమల్లు చిత్రంలోనూ ఒక పాత్ర ఉంది. అది నిర్మాణంలో కొంత ఆలస్యమవుతోంది. అలాగే సందీప్‌కిషన్ నటిస్తున్న 'మజాకా' చిత్రం త్వరలో ప్రారంభం కానుంది.

● కర్నూలుతో అనుబంధం ఉంది...

ఏపీఎస్ ఆర్టీసీలో అకౌంట్స్ విభాగంలో ఉద్యోగం చేసేవాడ్ని. అలా ఉద్యోగ రీత్యా పదోన్నతిపై 1978లో కర్నూలులో పనిచేశాను. ప్రస్తుత రాజ్‌విహార్ వద్ద ఉన్న ఆర్టీసీ బస్‌స్టాప్ వద్దే మా కార్యాలయం (డీవీసీ - డివిజనల్ వెహికిల్ సెంటర్) ఉండేది. అప్పట్లో ఐదారు డిపోలకు సంబంధించిన వాహనాలకు డీవీసీ కేంద్రంగా ఉండేది. అలా నాటి సాంఘిక నటులతోనే ఇక్కడ పరిచయం ఉండేది. అప్పట్లోనే నాటకాలకు జిల్లాలో మంచి ఆదరణను చూశాను. అది ఇంకా కొనసాగుతూనే ఉండటం సంతోషదాయకం.

● ఒక యజ్ఞంలా ఏటా నాటకోత్సవాల నిర్వహణ...

2018లో నాకు ఇంత ఆదరణ కల్పించిన నాటక రంగానికి ఏదైనా చేయాలనే తలంపు కలిగి, ఏటా రాష్ట్రస్థాయి నాటకోత్సవాలు నిర్వహించాలనే ఆలోచన కలిగింది. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ నాటక సమాజాలను, కళాకారులను ప్రోత్సహించాలనే తలంపుతో, ఖర్చుకు వెనుకాడకుండా ఏటా జనవరి 1 నుంచి 3 వరకు రాష్ట్రస్థాయి నాటకోత్సవాలను నిర్వహిస్తున్నాను. ప్రతి ఏటా ఒక ప్రాంతంలో నిర్వహిస్తున్నాం. ఇలా గుంటూరు, హైదరాబాదులో రెండుసార్లు, ఏలూరు, ప్రస్తుతం కర్నూలులో జరుగుతున్నాయి. జనవరి 3న నా జన్మదిన సందర్భంగా ఈ నాటకోత్సవాల్లో పేదవర్గాలకు చెందిన ఇద్దరు కళాకారులకు రూ.5వేలు చొప్పున ఆర్థిక సహకారం కూడా అందిస్తున్నా.

● నంది నాటకాలు వైభవం చాటేలా ఉండాలి...

నంది నాటకాలు వైభవం చాటే విధంగా ఉండాలి. ఆనాటి వైభవం నేటి నంది నాటక పోటీల్లో కనిపించడం లేదు. కారణం అనుభవం లేని వారికి నిర్వహణ పట్టం కడుతున్నారు. గత ఏడాదిన గత ప్రభుత్వం నిర్వహించిన పోటీలు వివాదాస్పదం అయ్యాయి. అలాగే స్క్రూటినీ లేకుండా ఎంపిక చేయడం వల్ల నాటక ప్రదర్శనల స్థాయి తగ్గిపోతోంది. అలాగే ప్రాంతాలకు అనుగుణంగా సంఖ్యను ప్రకటించి ఎంపిక చేయడం కూడా తప్పే. ఒక ప్రాంతంలో నాలుగు సమాజాల వారు అర్హులై ఉండొచ్చు. కానీ ఇద్దరినే ఎంపిక చేస్తామనడం సబబు కాదుకదా..అలాగే ప్రతిభ లేని చోట ఉన్న ఇద్దరికీ అవకాశం కల్పించడం కూడా సరైంది కాదు.

విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన లైబ్రేరియన్?

● ఆలస్యంగా వెలుగులోకి ● దేహశుద్ధి చేసిన బంధువులు?

ఎమ్మిగనూరు రూరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఓ కళాశాలలో ఇంటర్ విద్యార్థిని పట్ల ఆ కళాశాలలో పనిచేస్తున్న ఓ లైబ్రేరియన్ అసభ్యంగా ప్రవర్తించినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు కళాశాల లైబ్రేరియన్ దేహశుద్ధి చేయడంతో పాటు ప్రిన్సిపాల్‌పై దాడి చేసినట్లు తెలిసింది. అనంతపురం జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. అక్కడే గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న ఓ లైబ్రేరియన్ రెండు నెలల క్రితం విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలిసింది. దీంతో ఆ విద్యార్థిని తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతూ వచ్చినట్లు సమాచారం. ఇటీవల జరిగిన పరీక్షల్లో ఓ సబ్జెక్ట్‌లో మార్కులు తక్కువగా రావడంతో సంబంధిత అధ్యాపకులు మార్కులు తక్కువ రావడానికిగల కారణాలపై విద్యార్థిని ప్రశ్నించడంతో అసలు విషయం చెప్పినట్లు సమాచారం. అలాగే ప్రిన్సిపాల్‌కు కూడా విషయాన్ని చెప్పడంతో ఆయన లైబ్రేరియన్‌ను పిలిచి మందలించినట్లు తెలిసింది. అయితే ఈ విషయం విద్యార్థిని తల్లిదండ్రులకు తెలియడంతో వారు బుధవారం కళాశాలకు చేరుకొని జరిగిన ఘటనపై వివరాలు తెలుసుకొని సదరు లైబ్రేరియన్‌కు దేహశుద్ధి చేసినట్లు తెలిసింది. ఈ ఘటన జరిగి రెండు నెలలు అయినా ఎందుకు పట్టించుకోలేదని ప్రిన్సిపాల్‌పై చేయిచేసుకున్నట్లు సమాచారం. దీంతో ప్రిన్సిపాల్ ఎడమకంటికి తీవ్ర గాయమైనట్లు తెలిసింది. ప్రిన్సిపాల్‌ను ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు రెఫర్ చేసినట్లు తెలిసింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణలేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థినిని తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లారు. తహసీల్దార్ శేషఫణి, రూరల్ ఎస్ఐ కె.శ్రీనివాసులు కళాశాలకు వెళ్లి విద్యార్థినులను విచారించారు.

బియ్యం దారి మళ్లలేదు

● గోదాములోనే నిల్వ ఉంచాం
● ఎస్‌డబ్ల్యూసీ మేనేజర్ తిరుపతి రాజు

కర్నూలు అగ్రికల్చర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): గత నెల 25వ తేదీన సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ మహేష్‌తో పాటు నంద్యాల సివిల్ సప్లయ్ మేనేజర్ బేతంచెర్లలో తమను ఏ మాత్రం సంప్రదించకుండా బేతంచెర్లలోని ఎస్‌డబ్ల్యూసీ గోదాములో హడావుడిగా తనిఖీలు చేసి 398 బస్తాల బియ్యం దారి మళ్లాయని నివేదిక ఇచ్చారని, ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదని బేతంచెర్ల ఎస్‌డబ్ల్యూసీ మేనేజర్ తిరుపతి రాజు స్పష్టం చేశారు. బుధవారం కర్నూలు నగరంలోని ఎస్‌డబ్ల్యూసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గత నెల 27న ఎస్‌డబ్ల్యూసీ రీజనల్ మేనేజర్ షాకీర్ హుశేన్ ఆధ్వర్యంలో తాము బేతంచెర్ల ఎస్‌డబ్ల్యూసీ గోదాముల్లో తనిఖీలు చేపట్టామని, ఒక్క బస్తా బియ్యం కూడా దారి మళ్లలేదని వివరించారు. వాస్తవంగా గత నెల 25వ తేదీన సెలవు ఉండటంతో తాము డ్యూటీలో లేమని రాత్రి సమయంలో సివిల్ సప్లయ్ అధికారులు ఎవరో ఫిర్యాదు చేసినందుకు బేతంచెర్ల గోదాములకు వచ్చి హడావుడిగా తనిఖీలు చేసి నివేదిక తయారు చేయడం జరిగిందని మేనేజర్ తిరుపతిరాజు స్పష్టం చేశారు. మళ్లీ తాము 27న వెళ్లి మూడు గోదాముల్లో తనిఖీలు చేస్తే రికార్డుల్లో నమోదు చేసిన విధంగా బియ్యం బస్తాలు ఉన్నాయని, ఈ విషయాన్ని పూర్తి వివరాలతో జాయింట్ కలెక్టర్‌కు నివేదికను అందజేశామని తెలిపారు. సివిల్ సప్లయ్ అధికారులు కేవలం రెండు గోదాముల్లో మాత్రమే బియ్యం లెక్కించారని, మరో గోదాములో తనిఖీలు చేయకుండా వెళ్లిపోయారని అన్నారు. గోదాముల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో ఫుటేజీని పరిశీలిస్తే ఈ విషయం వెల్లడవుతుందన్నారు.

'5లోపు దరఖాస్తు చేసుకోవాలి'

కర్నూలు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ పథకం కింద ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా భర్తీ కానున్న జిల్లా రిసోర్స్ పర్సన్ ఉద్యోగాల కోసం ఈనెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ నాగశివలీల సూచించారు. జిల్లాలో మొత్తం 25 డీఆర్‌పీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ప్రతి మండలానికి ఒక డీఆర్‌పీని రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తామన్నారు. 21 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు కలిగిన డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. వివరాలకు 7288813984, 7032622725 నెంబర్లను సంప్రదించాలన్నారు.

పెద్దాసుపత్రి ఆఫీసు సూపరింటెండెంట్‌గా ఆర్లే శ్రీనివాసులు


ఉత్తర్వులను సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లుకు అందజేస్తున్న శ్రీనివాసులు

కర్నూలు హాస్పిటల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆఫీసు సూపరింటెండెంట్‌గా ఆర్లే శ్రీనివాసులును నియమిస్తూ వైద్యఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ (కడప) డాక్టర్ రామగిడ్డయ్య ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం కడప ఆర్డీ ఆఫీసులో ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లకు ఆఫీస్ సూపరింటెండెంట్లుగా పదోన్న తుల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో కర్నూలు జీజీహెచ్ కార్యాయలంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఏ.శ్రీనివాసులును పదోన్నతి కల్పిస్తూ కర్నూలు సర్వజన వైద్యశాల ఆఫీసు సూపరింటెండెంట్‌గా నియమించారు. బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు సమక్షంలో ఆయన విధుల్లో చేరారు. అనంతరం హాస్పి టల్ అడ్మినిస్ట్రేటర్ పి.సింధూ సుబ్రహ్మణ్యంను ఆయన మర్యాద పూర్వ కంగా కలిశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాసులు తెలిపారు.

ధర్నా జయప్రదం చేయండి: డీటీఎఫ్


కరపత్రాలను విడుదల చేస్తున్న డీటీఎఫ్ నాయకులు

కర్నూలు ఎడ్యుకేషన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): విద్యారంగంపై ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ జనవరి 11వ తేదీ విజయవాడ అలంకార్ సెంటరు వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం యేసేపు, జిల్లా ఉపాధ్యక్షుడు రోశన్న పిలుపు నిచ్చారు. బుధవారం కర్నూలు డీటీఎఫ్ కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక విద్యారంగాన్ని నాశనం చేస్తున్న 117 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యథావిధిగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను కొనసాగించాలన్నారు. అర్హులైన స్కూల్ అసిస్టెంట్లను జూనియర్ , డైట్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. సీనియర్ గ్రేడ్-2 ప్రధాన ఉపాధ్యా యులకు గ్రేడ్-1 ప్రధానోపాధ్యాయులుగా, ఉప విద్యాశాఖ అధికారులుగా పదోన్నతులు కల్పించాలన్నారు. మధ్యంతర భృతి 30 శాతం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు ముద్దు రంగప్ప, భీమన్న, మనోహర్, సుబ్బరాయుడు, హుశేనీ, బీసన్న, సాయిబాబు, శివ, నాగరాజు, రాఘవేంద్రరావు, సోమశేఖర్, హుశేనీ, మనోహర్ పాల్గొన్నారు.

'ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి'

కర్నూలు న్యూసిటీ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ప్రజలపై అధిక భారాలు మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇరిగినేని పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పాతబస్టాండు సమీపంలోని సమితి కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో పుల్లారెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన భూకబ్జాలు, ఇంటి పన్నులు, కరెంటు చార్జీల పెంపు ఇప్పటికి కొనసా గుతూనే ఉందన్నారు. నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, మద్దిలేటి, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అన్నదానం


అన్నదానం చేస్తున్న రిటైర్డు కలెక్టర్ రాంశంకర్ నాయక్

కర్నూలు హాస్పిటల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగర శివారులోని హోం ఆఫ్ హోప్ అనాథ ఆశ్రమంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సొసైటీ సభ్యులు బుధవారం పిల్లలకు అన్నదానం చేశారు. ముఖ్యఅతిథిగా రిటైర్డు కలెక్టర్ రాంశంకర్ నాయక్, హార్ట్ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ పి.చంద్రశేఖర్ 60 మంది అనాథలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి రాముడు, సభ్యులు పాల్గొన్నారు.

నేడు గోకులంలో తిరుప్పావడ సేవ


వివరాలు వెల్లడిస్తున్న గోకులం వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజ గుప్త

కర్నూలు కల్చరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నగర శివారులోని గోదారంగనాథస్వామి దేవాలయం (గోదా గోకుల క్షేత్రం)లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి తిరుప్పావడ (వరి అన్నంతో అన్నపూర్ణ ఉత్సవము) సేవ నిర్వహిస్తున్నామని గోకులం వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజ గుప్త తెలిపారు. బుధవారం గోకులంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో గోకుల క్షేత్రంలో ధనుర్మాసంలో నిత్య పూజాది కార్యక్రమాల తోపాటూ విశేష సేవలను ఆయన వివరించారు. తిరుమల క్షేత్రంలో శ్రీవారికి నిర్వహించే విధంగా తిరుప్పావడ సేవ గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే శుక్రవారం ఉదయం 6 గంటలకు కుత్తువిళక్కు పాశుర సందర్భంగా ఆలయంలో దీపాలకంరణ ఉంటుందని, ఈనెల 8న ఉదయం 7 గంటలకు పోత్తి పాశుర సందర్భంగా స్వామివారికి విశేష హారతులు, స్వయంగా భక్తులు హారతి ఇచ్చే కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 9న ఉదయం 10 గంటలకు ఒరుత్తిపాశుర సందర్భంగా రేపల్లె వేడుకలను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. 10న ఉదయం 5 గంటలకు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం గోకుల క్షేత్రంలో ఏర్పాటు చేశామని, 11న 108 గంగాళ ములతో కుడారై సేవ, 13న భోగి పండుగ, గోదా రంగనాథుల కల్యాణం, 14న మకర సంక్రాంతి పర్వదిన వేడుకలు, 15 నుంచి 17 వరకు అధ్య యనోత్సవాలు, స్వామి, అమ్మవార్లకు నవ కలశ స్నపన తిరుమంజనం, 19న గోదా రంగనాథ స్వామి వార్ల వైభవ కల్యాణం, అదే రోజున శ్రీదేవీ భూదేవీ సమేత రంగనాథస్వామి నిత్య కల్యాణసేవ ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో గోకులం సభ్యులు పాలాది సుబ్ర హ్మణ్యం, ఇటిక్యాల పుల్లయ్య, బాలసుధాకర్, వేముల పవన్‌కుమార్ పాల్గొన్నారు.




ఎమ్మెల్యే గౌరు దంపతులను గజమాలతో సన్మానిస్తున్న రామాంజనేయులు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని పూలమాలలతో సన్మానిస్తున్న గూడూరు టీడీపీ శ్రేణులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు

కల్లూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కల్లూరు అర్బన్, రూరల్ మండలంలో న్యూఇయర్ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి నివాసం టీడీపీ నాయకులు, కార్యకర్తల అధికారుల రాకతో కిక్కిరిసిపోయింది. పాణ్యం, నందికొట్కూరు నియోజకవర్గాల నుంచి ప్రజలు పెద్దఎత్తున హాజరై పూలబోకేలు, పూలదండలు, శాలువాలు, పండ్లు, మిఠాయిలు అందించి గౌరు దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరు దంపతులను కల్లూరు మండల అధ్యక్షుడు, రాష్ట్ర ఫైనాన్స్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ డెవలప్‌మెంట్ సభ్యుడు డి.రామాంజనేయులు సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.పార్వతమ్మ, పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, ఆర్.తిరుమలేశ్వరరెడ్డి, పీయూ మాదన్న, జే.గంగాధర్‌గౌడ్, ఈవీ.రమణ, టి.వినోద్‌కుమార్, వాకిటి మాదేష్ పాల్గొన్నారు.

● **అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే**

పాణ్యం నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని గౌరు చరిత అన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌లో పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, సీఎం చంద్రబాబు చొరవతో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కల్లూరు అర్బన్ ప్రజలకు ప్రతిరోజూ తాగునీటి సరఫరా అందించేలా కృషి చేస్తామన్నారు.

కాటసాని నివాసంలో.. పాణ్యం మాజీ ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి నివాసంలో న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం తన స్వగృహంలో యువ నాయకుడు కాటసాని శివనరసింహారెడ్డితో కలిసి ఆయన కేక్‌కట్ చేశారు. పాణ్యం నియోజక వర్గంలోని కల్లూరు, గడివేముల, పాణ్యం ఓర్వకల్లు మండలాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలబోకేలు, పూలదండలు, శాలువాలతో మాజీ ఎమ్మెల్యే కాటసానిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డీఆర్‌డీఏ పీడీ: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నంద్యాల జిల్లా డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితను కలిశారు. బుధవారం స్థానిక మాధవీనగర్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో గౌరు దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీఎం నాగేంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కర్నూలు న్యూసిటీ: నగరంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణాన్ని పురస్కరించుకుని గత నెల 26 నుంచి ఈ నెల 1వ తేదీ వరకు సంతాప సభలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో గోప్యంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. అయితే వివిధ పార్టీల నాయకులు, ప్రైవేటు సంస్థలు, కార్మిక సంఘాలు న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కేక్ కటింగ్‌లు, పూల బోకేలు సమర్పించుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షురాలు ఎస్వీ విజయమనోహరి నివాసంలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకున్నారు. ఏపీ వేర్ హౌస్ హమాలీ యూని యన్ నాయకులు, ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ అసోసియేషన్, సీపీఎం అధ్వర్యంలో కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ.గఫూర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏఐటీయూసీ, సీపీఐ, కార్యాల యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఓర్వకల్లు: మండలంలో అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటల దాటాక యువకులు కేరింతలతో కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి దంపతులకు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, పొదుపు లక్ష్మి మండల ఐక్య సంఘం గౌరవ సలహాదారురాలు విజయభారతి, టీడీపీ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్ఐ సునీల్ కుమార్, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, చంద్ర పెద్దస్వామి, జడ్పీటీసీ రంగనాథగౌడు, ఎంపీపీ తిప్పన్న, సర్పంచు చంద్రగోవర్ధనమ్మ ఆయా శాఖ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఓర్వకల్లులోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయంలో కేక్‌ను నిర్వాహకుడు రాధాకృష్ణ అన్నయ్య కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, చంద్రపెద్దస్వామి, ఆకుల మహేష్, కాకి దేవేంద్ర, రామ మద్దిలేటి, ఖాదర్‌బాషా, నాగతిరుపాలు, కృష్ణారెడ్డి, మధుమోహన్, జీకే వెంగన్న, అల్లాబాబు, అబ్దుల్లా, శ్రీరాములు, వేణు, రాము, బజారు పాల్గొన్నారు.

పొదుపులక్ష్మి సంఘం ఆధ్వర్యంలో..: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం పొదుపులక్ష్మి మహిళలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పొదు పులక్ష్మి మండల ఐక్య సంఘం గౌరవ సలహాదారురాలు విజయభారతి కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. పొదుపు మహిళలు విజయభారతికి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.

సి.బెళగల్: మండల కేంద్రమైన సి.బెళగల్‌తోపాటు మండలంలోని గ్రామాల్లోని టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం కోడుమూరు బొగ్గుల దస్తగిరికి శుభాకాంక్షలు తెలిపేందుకు పసుపుల గ్రామానికి భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధనుంజయుడు, టీడీపీ మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, బాలాజీ వెంకటేశ్, విష్ణుహమాలీ యూనియన్ నాయకుడు భీమన్న, గౌస్, రాజు, హరి, గోవిందు పాల్గొన్నారు.

● నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రమైన సి.బెళగల్‌లో టీడీపీ యువనాయకులు రాజు, వెంకటేశ్వర్లు, దూద్‌వలి, రామకృష్ణలు కేక్ కట్ చేశారు. అనంతరం మండలంలోని అంజనేయస్వామి, కోనవెంకటేశ్వరస్వామి, చెన్నసోమేశ్వర స్వామి ఆలయాల్లో పూజలు చేశారు. మసీదు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, చేశారు.

కోడుమూరు రూరల్: మండలంలోని గ్రామాల్లో ఆంగ్ల సంవత్సరాదిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రజలు సంతోషాల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తమ మిత్రులు, బంధువులకు ఫోన్, వాట్సాప్ సందేశం ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. వర్కూరు ఏబీఎం చర్చిలో ఎస్ఐ శ్రీనివాసులు న్యూఇ యర్ వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ రాజ్‌కుమార్, సంఘపెద్దలు ఎస్ఐను దుశాలువ, పూలమాల వేసి సత్కరించారు.

● **నేతలకు శుభాకాంక్షలు:** మండలంలోని లద్దగిరి, అనుగొండ, ప్యాలకుర్తి, అమడగుంట్ల, వెంకటగిరి, వర్కూరు, గోరంట్ల, ముడుమలగుర్తి తదితర గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు భారీగా కర్నూలుకు తరలివెళ్లారు. న్యూఇయర్ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారిని పూలమాలలతో సన్మానించారు.

కర్నూలు అగ్రికల్చర్: జిల్లా కేంద్రమైన కర్నూలులో వివిద ప్రభుత్వ విభాగాల్లో అధికారులు, సిబ్బంది న్యూఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కర్నూలు మార్కెట్ కమిటీ యార్డులో సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి, అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్, సూపర్‌వైజర్లు కేశవ రెడ్డి, శివన్న, నాగేష్‌లు ఒకరికొకరు పూలబొకేలు అందించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ కర్నూలు ఏడీఏ శాలురెడ్డి, కల్లూరు ఏవో శ్రీనివాసరెడ్డి, టెక్నికల్ ఏవో దస్తగిరి రెడ్డి, కర్నూలు ఏవో రోనాల్ రుక్ వారి సిబ్బంది న్యూఇయర్ వేడుకలను కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షం

గూడూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని సీనియర్ టీడీపీ నాయకుడు, నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ కురుకుంద రామాంజనేయులు అన్నారు. బుదవారం గూడూరు పట్టణంలో టీడీపీ శ్రేణులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ శ్రేణులు మాజీ వైస్ చైర్మన్ రామాంజనేయులును శాలువాలు కప్పి, పూలమాలలతో సన్మానించారు. అనంతరం టీడీపీ శ్రేణులు కర్నూలు తరలివెళ్లి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని పూలమా లలు, శాలువా కప్పి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేమట వెంటటేశ్వర్లు, సృజన్, పౌలు, దానమయ్య, కోడుమూరు షాషావలి, చెంచుల విజయ్ కుమార్, పెద్ద చాంద్‌బాషా పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం: పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని పట్టణ టీడీపీ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయుడు అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో నూతన సంవ త్సర వేడుకలను పురష్కరించుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలు గజేంద్ర గోపాల్ నాయుడును శాలువా కప్పి, పూలమాలలతో సన్మా నించారు. కేక్ కట్ చేసి మిఠాయి పంపిణి చేశారు. ఈ సందర్భంగా గజేంద్ర గోపాల్ నాయుడు మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు.

● నూతన సంవత్సర వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం గూడూరు మండలం ఆర్ కానాపురం గ్రామా నికి చెందిన మండల తెలుగు యువత అధ్యక్షుడు సుమన్ బాబు, సర్పంచ్ మునిస్వామి, టీడీపీ నాయకులు మన్యంకొండ, కృష్ణ, దస్తగిరి, పెద్ద నరసింహులు, సుంకన్నలు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని, ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసి సన్మానించారు.

● గూడూరు టీడీపీ నాయకులు నాగప్ప యాదవ్, కురువ హనుమంతు, రవి తదితరులు కర్నూలు ఎంపీ బస్తీపాటి నాగరాజు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని కలిసి పూలమాలలు శాలువాలు కప్పి సన్మానించారు.


గౌరు దంపతులకు స్వీట్ బాక్సు ఇస్తున్న నంద్యాల డీఆర్‌డీఏ పీడీ


కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి


న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్న పొదుపులక్ష్మి మండల ఐక్య సంఘం గౌరవ సలహాదారు విజయభారతి


కేక్ కట్ చేస్తున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి


వర్కూరు ఏబీఎం చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు




జగ్ననాథగట్టు వద్ద సెల్ఫీ తీసుకుంటున్న కుటుంబీకులు, సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఫాదర్లు, సీసీ చర్చిలో సందేశం ఇస్తున్న పాస్టర్

క్యాలెండర్ల ఆవిష్కరణ

కర్నూలు ఎడ్యుకేషన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కె.సోమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి కె.బజారప్ప, కేసీ నాగన్న, పీబీవీ సుబ్బయ్య, నగర గౌరవాధ్యక్షుడు కె.లింగన్న, నగర అధ్యక్షుడు కే.మధు, కే.రామచంద్ర, కె.నరసింహాబాబు, కే.నాగన్న, కే.రామ్మూర్తి, కే.రామచంద్రుడు, కె.రామకృష్ణ, కౌలుట్లయ్య, గురుస్వామి, హరి, శ్రీనివాసులు, గిరిబాబు, సుంకన్న పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో..: ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) కర్నూలు జిల్లాకు సంబంధించిన 2025వ సంవత్సరం క్యాలెండర్, డైరీని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు బుధవా రం ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శి మరియానందం, జిల్లా గౌరవాధ్యక్షుడు కమలాకర్ రావు, రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యుడు టీవీ రామకృష్ణయ్య, జిల్లా సబ్ కమిటీ సభ్యులు శేషాచలం, పీవీ శేషయ్య, యోగేంద్రబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు కె.తిమ్మప్ప, శ్రీనివాసరెడ్డి, రామగోపాల్ రెడ్డి, రామలింగేశ్వరరెడ్డి, హబీ బుల్లా, జయప్రకాష్ రెడ్డి, మహిళా ప్రతినిధి శ్రీదేవి పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో..: ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి అధ్యక్షతన కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజు ఎస్టీయూ డైరీ, క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్క రించారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టీకే జనార్దన్, రాష్ట్ర పుర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న సీనియర్ నాయకులు హనుమం తరెడ్డి, సుబ్బరాయుడు, గోవింద నాయక్, వెంకట్రాముడు, హుశేన్‌మియా, ముర్తుజావలి, ఇస్మాయిల్ సాహెబ్, శేఖర్, ధనుంజయ, ఎల్లా నాగరాజు, బాలకృష్ణ, రామాం జనేయులు, వెంకట్రా ముడు, నాగేంద్ర, నాగేశ్వరరావు, గోవింద నాయక్, నాగరాజు, హరిప్ర సాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఓర్వకల్లు: ఓర్వకల్లులోని ఎంఆర్‌సీ భవనంలో బుధవారం ఏపీటీఎఫ్ 2025 క్యాలెండర్, డైరీని ఎంఈవో ఓంకార్ యాదవ్, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్ ఆవిష్కరించారు. రాష్ట్ర కౌన్సిలర్ రాఘవరెడ్డి, ఎంపీటీఎఫ్ నాయకులు జనార్దన్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, మహ బూబ్ బేగ్, మల్లికార్జున పాల్గొన్నారు.

కురువ సంఘం ఆధ్వర్యంలో..: ఓర్వకల్లులో బుధవారం కురువ సంఘం క్యాలెండర్లను సంఘం జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుడిసె సుబ్బన్న ఆవిష్కరించారు. కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు ధనుంజయ, జిల్లా కోశాధికారి కేసీ నాగన్న, అల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలీలా, మండల అధ్యక్షుడు అల్లాబాబు, మాజీ సర్పంచ్ పెద్దయ్య, నడిపి స్వాములు, రోళ్లపాడు మద్దిలేటి పాల్గొన్నారు.

కర్నూలు కలెక్టరేట్: నవీన పంచాయతీ కార్యదర్శుల సంఘం క్యాలెండర్, డైరీని డీపీవో భాస్కర్ నాయుడు ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి గిరి శ్రీకాం త్, మనోహర్, నరేష్, శివశంకర్, జనార్దన్, రవికుమార్, శ్రీనివాసులు, మల్లికార్జున పాల్గొన్నారు.


కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య


ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ నాగరాజు

విజేతలకు కలెక్టర్ అభినందన


విజేతలతో కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు స్పోర్ట్స్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జమ్మూకాశ్మీర్‌లో నిర్వహించిన 37వ జూనియర్ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ చాంపియన్ షిప్‌లో ఏపీ బాలికలు రెండో స్థానం, బాలురు తృతీయ స్థానం సాధించారు. జట్టులో కర్నూలు క్రీడాకారులు కార్తీక్, యూహాస్, లోకానంద్‌లు పాల్గొని ప్రతిభ చాటారు. బుధవారం కలెక్టర్ రంజిత్ బాషా తన చాంబరులో అభినందించారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి విజయ కుమార్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'మాదిగలకు వాటా దక్కాలి'

కర్నూలు ఎడ్యుకేషన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు వాటా దక్కాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు రాచపూడి ఆనంద్ డిమాండ్ చేశారు. బుధవారం అంబేడ్కర్ భవన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పట్టణ అధ్యక్షులు పాములు కుమార్, మీసాల సుమలత ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఎస్సీల్లోని 59 ఉప కులాలలకు రిజర్వేషన్ ఫలాలు సమానంగా ఇవ్వాలన్నారు. జనవరి 2న ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా కర్నూలుకు వస్తున్నారని, ఎస్సీ వర్గీకరణకై అభిప్రాయాలు తెలియజేయాలని, అర్జీలు వినతి పత్రాలు అందజేయాలని కోరారు. రెడ్డిపోగు విజయ్, కాశపోగు మధు, జిల్లా అధికార ప్రతినిధి కాశపోగు సూరి, ఏసన్న, కళ్యాణ్, రాజు, అయ్యస్వామి, నాగేంద్ర పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

తుగ్గలి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీతో అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్ష ఉపాధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, వెంకట్రాముడు చౌదరి, మిద్దె వెంకటేష్ యాదవ్, బాలన్న అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. రామచంద్ర, మసాల శ్రీను, లక్ష్మణ స్వామి యాదవ్, జనసేన రామచంద్ర, బలరాముడు, ముక్కెళ్ల బాలు, వల్లె వెంకటేశ్, గిరిగిట్ల మల్లి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కూరగాయల మార్కెట్ ప్రారంభం



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కూరగాయల మార్కెట్

మద్దికెర, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మెయిన్‌బజారులో రూ.22 లక్షల నాబార్డు నిధులతో నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను నేడు ప్రారంభించనున్నారు. ఇందుకు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే శ్యాంబాబు వస్తున్నారని టీడీపీ జిల్లా కార్యదర్శి గూడూరు ధనుంజయుడు, తాలుకా తెలుగు యువత అధ్యక్షుడు ఈడిగ చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు.

నూతన సంవత్సర వేడుకలు..



తుగ్గలి నాగేంద్ర దంపతులకు పూలమాల వేస్తున్న కార్యకర్తలు

తుగ్గలి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాయకుల ఇళ్ల వద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. బుధవారం తుగ్గలిలో టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీటీసీ వరలక్ష్మి దంపతులకు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పూలమొక్కలు, పండ్లు, పూలమాలలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ రాబోయే రోజుల్లో టీడీపీ మరింత బలోపేతం అవుతుందని ప్రతిపక్ష పార్టీలే లేకుండా కొనసాగుతుందన్నారు. టీడీపీ నాయకులు వెంకటస్వామి, చంద్రశేఖర్ యాదవ్, మిద్దె వెంకటేష్ యాదవ్, రవి యాదవ్, లక్ష్మణ స్వామి, మాజీ సర్పంచ్ చంద్రన్న, రాంపురం మల్లయ్య, భీమలింగప్ప చౌదరి, పక్కీరప్ప తదితరులు ఉన్నారు.

మైనార్టీల క్యాలెండర్ విడుదల



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఖతిబ్ సాబ్

ఆదోని టౌన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): స్థానిక షాహీ జామియా మసీదు మైనార్టీ క్యాలెండర్‌ను ఖతిబ్ సాబ్ జునైద్ ఆలీ హష్మీ బుధవారం ఆవిష్కరించారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి కార్యదర్శి నూర్ అహ్మద్ మాట్లాడుతూ, ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఫరూక్ షుబ్లీ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ నాయకులు వసీం సంతేకూడ్లూరు ఇన్‌చార్జి సద్దాం హుస్సేన్ ఎస్ఎస్‌డీ పట్టణ అధ్యక్షుడు రోషన్, రామలింగ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన ఆస్పరి నాయకులు



టీడీపీలో చేరిన రంగనాథ్ యాదవ్ తదితరులు

ఆస్పరి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): గ్రామానికి చెందిన గ్రామ నాయకుడు రంగనాథ్ యాదవ్ గురువారం టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ సమక్షంలో టీడీపీలో చేరారు. సీఎం చంద్రబాబు పాలన చూసి ఆకర్షితుడై పార్టీలో చేరానని రంగనాథ్ తెలిపారు. మాజీ కన్వీనర్ తిమ్మన్న, సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ భర్త రామలింగ యాదవ్, సంజప్ప, మారేష్ పాల్గొన్నారు.

దుకాణాలు స్వాధీనం



దుకాణాలను స్వాధీనం చేస్తున్న ఈవో ప్రభాకర్ రావు

ఆలూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సంత మార్కెట్ దుకాణాలను వేలంలో దక్కించుకున్న వారికి బుధవారం పంచాయతీ ఈవో ప్రభాకర్ రావు బుధవారం దుకాణాలను స్వాధీనం చేశారు. మిగతావారు కూడా డిపాజిట్‌తో పాటు ఏడాది అద్దె చెల్లించి దుకాణాలను స్వాధీనం చేయాలని దుకాణాలను దక్కించుకున్నవారిని కోరారు.

పడిపోయిన కందుల ధర

- మొన్నటి వరకు క్వింటం రూ.10 వేలు, నేడు రూ.6 వేలు
- ప్రభుత్వం కొనేదెప్పుడు?
- ఆవేదన చెందుతున్న రైతులు



మద్దికెర మండలంలో ఆరబెట్టిన కందులు

మద్దికెర, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం, బసినేపల్లి గ్రామాల్లో సుమారు 8వేల ఎకరాల్లో కంది సాగు చేశారు. అయితే మొన్నటి వరకు క్వింటం రూ.9వల నుంచి రూ.10వేలకు పలికిన కందుల ధర దిగుబడి చేతికి వచ్చే సమయానికి రూ.6వేలకు పడిపోవడంతో రైతులకు దిక్కుతోచడం లేదు.

ప్రభుత్వం కొనేదెప్పుడు?

కందులను ప్రభుత్వం క్వింటం రూ.7,500ల ప్రకారం కొనుగోలు చేస్తామని చెప్పినా ఆ దిశగా ఏర్పాటు చేయలేదు. దిక్కుతోచని రైతులు వ్యాపారులకు అమ్ముకో వలసి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. మరికొందరు కందులను కల్లాల్లోనే నిల్వ చేస్తున్నారు.

ఎకరాకు 30వేల పెట్టుబడి

మండలంలోని కాలువలు, వ్యవసాయ బావుల కింద కంది సాగుచేశారు. ఎకరాకు రూ.30వేల దాకా ఖర్చు అయింది. ఈ ఏడాది కరాకు 6 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. తీరా పంటను నూర్పిడి చేసే సమయంలో బహిరంగ మార్కెట్‌లో ధర సగానికి తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు దాదాపు 30వేల దాకా పెట్టుబడి పెట్టామని, క్వింటం రూ.6వేలకు అమ్మితే పెట్టుబడి కూడా రాదని ఆవేదన చెందుతున్నారు. వ్యాపారులు క్వింటానికి 6 కేజీల వరకు తరుగు తీసుకుంటుండటంతో ఇక నష్టం తప్పదని రైతులు అంటున్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



రెండెకరాల్లో కంది సాగు చేశా. మొన్నటి దాకా రూ.10 వేలు పలికిన ధరను వ్యాపారులు రూ.6వేల నుంచి రూ.7వేలకు తగ్గించారు. ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి. **- మల్లయ్య, రైతు, మద్దికెర**

ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

కందులను జనవరిలో మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం క్వింటం రూ.7,500 ప్రకారం కొనుగోలు చేస్తుంది. ఈ క్రాప్ చేసిన రైతులంతా రైతు భరో కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలి. **- ఏవో, రవి**

క్యాలెండర్ విడుదల



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

మద్దికెర, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెరవలి రంగనాథ ఆలయం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు బుధవారం ఆవిష్కరించారు. మాజీ జడ్పీటీసీ పురుషోత్తం చౌదరి, ప్రముఖ విరాళ దాత పారా విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయం

ఆదోని టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ధ్యేయమని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మలేకార్ శ్రీనివాస్ బుధవారం అన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుల పెట్టుబడి సాయాన్ని రూ.ఆరువేల నుంచి రూ.10వేల వరకు పెంచడం మోదీకే సాధ్యమైందన్నారు. రైతు సంక్షేమం లక్ష్యంగా బీజేపీ పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతు బాగుంటేనే, దేశం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు.

నాయకుల ఇళ్ల వద్ద సందడి

- ఎమ్మెల్యేను కలిసిన పోలీసు అధికారులు, న్యాయవాదులు, నాయకులు



ఎమ్మెల్యే శ్యాంబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ, సీఐలు



ఎమ్మెల్యేతో నాయకులు, కార్యకర్తలు

పత్తికొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా రాజకీయ నాయకుల ఇళ్ల వద్ద బుధవారం సందడి వాతావరణం కనిపించింది. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్యాంబాబును కలిసేందుకు నాయకులు కార్యకర్తలు తరలి వచ్చారు. దీంతో గుత్తిసర్కిల్, ఎంపీడీవో కార్యాలయ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. డీఎస్పీ వెంకట్రామయ్య, సీఐలు, ఎస్ఐలు ఎమ్మెల్యేకు పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణానికి చెందిన న్యాయవాదులు, పీఈటీల సంఘ నాయకులు కూడా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డికి పార్టీశ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు.



మాజీ మంత్రి ఎస్వీ సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

పత్తికొండ టౌన్: మాజీమంత్రి ఎస్వీ సుబ్బారెడ్డిని అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, కేడీసీసీ బ్యాంక్ మాజీ వైస్‌చైర్మన్ రామచంద్రారెడ్డి ఉన్నారు. జనసేన ఇన్‌చార్జి రాజశేఖర్‌కు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ కార్యాలయంలో నాయకుడు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సీనియర్ నాయకులు భీమలింగప్ప, మండల కార్యదర్శి రాజాసాహెబ్‌కు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్‌కు, జనసేన బాధ్యుడు రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కే.శ్రీదేవి కర్నూలులో ఉండటంతో కార్యకర్తలు అక్కడికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారన్నారు.

వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు



కరచాలనం చేస్తున్న టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్



చిప్పగిరిలో ఎమ్మెల్యే విరుపాక్షికి కేక్ తినిపిస్తున్న కార్యకర్త

ఆలూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ పార్టీ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నగర డోణ కిష్టప్ప, మాజీ మార్కెట్ యార్డ్‌చైర్మెన్ రాంనాథ్ యాదవ్, టీడీపీ నాయకులు కామినేహాల్ రమేష్, రఘు ప్రసాద్ రెడ్డి, అట్టేకల్ జగన్మోహన్ బాబు, గిరి మల్లేష్ గౌడ్, తిమ్మయ్య, సాలి సాహెబ్, మల్లికార్జున అశోక్, రజినీ, కృష్ణం నాయుడు, పాల్‌రెడ్డి, నారాయణ, రంగయ్య, కేశన్న, వన్నూర్ వల్లి, మల్లికార్జున రెడ్డి, రాము యాదవ్, ముత్యాల రెడ్డి, విశ్వేశ్వర స్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి స్వగ్రామం చిప్పగిరిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. నాయకులు మండల కన్వీనర్ మారయ్య, ఆలూరు కన్వీనర్ వీరేష్, ఎస్కే గిరి, ఓబులేసు, అరికేర వెంకటేశ్వర్లు, పత్తికొండ రాజు పాల్గొన్నారు.

వైకుంఠం దంపతుల వేడుకలు



కేక్ కట్ చేస్తున్న వైకుంఠం శివప్రసాద్, జ్యోతి

ఆలూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో బుధవారం టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించి, ఆర్అండ్‌బీ అతిథి గృహంలో కేక్ కట్‌చేసి చేశారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. న్నారు. ఈ కార్యక్రమంలో కురువ జయరాం, శేషగిరి, కృష్ణ యాదవ్, బిల్లేకల్ వెంకటేష్, బెంగళూర్ కిషోర్, కన్వీనర్లు తిప్పయ్య, షేక్షవలి, టీడీపీ నాయకులు సాయి దినేష్, రవీంద్ర, విష్ణు వర్ధన్ రెడ్డి, బలరాం చౌదరి, నాగరాజు, ప్రకాశ్, సీనప్ప, ప్రవీణ్, గోవింద్ పాల్గొన్నారు.

మొక్కలు నాటడాన్ని బాధ్యతగా తీసుకోవాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న పురుషోత్తం చౌదరి

మద్దికెర, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మాజీ జడ్పీటీసీసభ్యుడు పి. పురుషోత్తం చౌదరి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, మాజీ సర్పంచ్ వెంకటవర్మ అన్నారు. బుధవారం పెరవలి గ్రామంలో మొక్కలను పంపిణీ చేశారు. రైతులు పొలం గట్లపై మొక్కలు నాటాలని కోరారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు శ్రీనివాసులు, మెడికల్ శ్రీనివాస్, శీనప్ప, మెడికల్ రాము, తదితరులు ఉన్నారు.

బొజ్జమ్మకు సన్మానం

దేవనకొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జిల్లెలబుడకల గ్రామంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బొజ్జమ్మ, రామచంద్రనాయుడు దంపతులను నాయకులు సన్మానించారు. నేలతలమర్రి గ్రామంలో కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, దేవనకొండలో బడిగింజల రంగన్నకు నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



బొజ్జమ్మ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

మానవత్వం చాటుకున్న జవాన్

మద్దికెర, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): గుంతకల్లు ఆర్‌టీ చిన్న పిల్లల వైద్యశాలలో మూడేళ్ల చిన్నారికి ఓ-నెగిటివ్ రక్తకణాలు అవసరమయ్యాయి. ఆపద్బాంధవ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చొక్కా సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. రాజస్థాన్‌లో పనిచేస్తూ సెలవులకు వచ్చిన మద్దికెర గ్రామానికి చెందిన జవాన్ బ్రహ్మయ్య స్పందించి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



వెలుగు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఏపీఎం అనూరాధ

వెల్దుర్తిలో న్యూ ఇయర్ వేడుకలు

వెల్దుర్తి టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వెలుగు కార్యాలయంలో ఏపీఎం అనూరాధ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మంగళవారం తెల్లవారుఝాము నుంచే యువకులు, ప్రజలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్ఐ అశోక్ బందోబస్తు నిర్వహించారు.

కిటకిటలాడిన నాయకుల ఇళ్లు

వెల్దుర్తి: టీడీపీ కార్యాలయంలో జిల్లా నాయకుడు సుబ్బరాయుడు వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ బలరాంగౌడ్, యువనాయకుడు రమాకాంత్‌రెడ్డికి కార్యకర్తలు, తెలిపారు. మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడ్ స్వగృహంలో కేక్ కట్ చేశారు. బోయనపల్లి గ్రామంలో టీడీపీ నాయకుడు కాంతారెడ్డి, రామళ్లకోట గ్రామంలో రామకృష్ణాచారి, కలగొట్ల గ్రామంలో రామకృష్ణ, వెల్దుర్తిలో తెలుగుయువత అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, గుంటుపల్లె గ్రామంలో ఈడుల వెంకటరాముడు, రత్నపల్లె గ్రామంలో ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫిబ్రవరిలోపు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- ఆలూరు ఉప ఖజానా అధికారి శ్రీనివాసులు



ఆలూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పెన్షనర్లు ఫిబ్రవరి 28లోపు ట్రెజరీ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని సబ్ ట్రెజరీ అధికారి డి.శ్రీనివాసులు అన్నారు. ఆంధ్రజ్యోతికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: ఆలూరు పరిధిలో ఎంత మంది పెన్షనర్లు ఉన్నారు?

జవాబు: ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హలహర్వి, హొళగుంద మండలాల్లో మొత్తం 682మంది పెన్షనర్లు ఉన్నారు. ఫిబ్రవరి 28వ తేదీలోపు ట్రెజరీ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలలి.

ప్రశ్న: నడవలేని స్థితిలో ఉన్న పెన్షనర్ల ఎలా వస్తారు ?

జవాబు: పూర్తిగా అనారోగ్యంతో బాధపడుతూ, నడవలేని స్థితిలో ఉన్న వారి ఇళ్లవద్దకు మా సిబ్బంది వెళ్లి బయోమెట్రిక్ వేయిస్తారు.

ప్రశ్న: దూర ప్రాంతాలు, విదేశాల్లో ఉన్నవారు?

జవాబు: దూర ప్రాంతాలు, విదేశాల్లో ఉన్నవారు వీడియో కాల్ చేసి (జీవన్ ప్రమాన్ యాప్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పంపించవచ్చు.

ప్రశ్న: ఆలూరు సబ్ ట్రెజరీ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు కొత్తవి ఇచ్చారా?

జవాబు: సబ్ ట్రెజరీ పరిధిలో మొత్తం 2,800 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరికి కొత్తగా ప్రభుత్వం హెల్త్‌కార్డులు మంజూరు చేసింది ఉద్యోగులు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి..

ప్రశ్న: సీఎఫ్ఎంఎస్ ద్వారా ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నారా?

జవాబు: సీఎఫ్ఎంఎస్ ద్వారా ప్రతి నెల ఒకటో తేదీన జీతాల బిల్లులు క్లియర్ చేస్తున్నాం.

మంత్రాలయంలో ప్రముఖులు



పీఠాధిపతి ఆశీస్సులు తీసుకుంటున్న సినీనటుడు జగ్గేష్

మంత్రాలయం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. కన్నడ ప్రముఖ సినీ నటుడు, రాజ్యసభ సభ్యుడు జగ్గేష్, బెంగళూరు సిటీ సివిల్ న్యాయాధికారి ఎన్‌డీ మాల, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ బుధవారం కొత్త సంవత్సరం మెదటి రోజు వేర్వేరు సమయాల్లో మంత్రాలయానికి వచ్చారు. వీరికి మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహ మూర్తి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. జగ్గేష్‌తో అభిమానులు ఫొటోలు దిగేందుకు పోటీ పడ్డారు. ఆయన వెంట అనంత పురాణిక్, వ్యాసరాజ్ ఆచార్, సూపరింటెండెంట్ రవి కులకర్ణి, విజయేంద్ర ఆచార్, జేపీ స్వామి, జయతీర్థ ఆచార్, నరసింహా దేశాయ్, ద్వారపాలక అనంతస్వామి, ప్రకాష్ ఆచార్ పాల్గొన్నారు.



మంత్రాలయంలో గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు విద్యార్థి ఎంపిక



విద్యార్థి మహేంద్ర

గోనెగండ్ల, జనవరి 1(ఆంధ్రజ్యోతి): జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థి మహేంద్ర ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ షహనా పర్వీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో ఇంటర్ ఎంపీసీ చదువుతున్న విద్యార్థి మహేంద్ర 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ కాంపిటిషన్‌లో 4/400 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. జనవరి నెల 2వతేదిన జార్ఖండ్ నిర్వహిస్తున్న పోటీల్లో మహేంద్ర పాల్గొంటారని వివరించారు. జాతీయ స్థాయికి ఎంపిక కావడంపై పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

యుగ పురుషుడు యేసుక్రీస్తు

- చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలు
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



మాట్లాడుతున్న పాస్టర్ జాన్‌వెస్లీ

మంత్రాలయం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): యుగ పురుషుడుగా యేసుక్రీస్తు అని, ఆయన భూమిపై అవతరించిన నాడే క్రీస్తు శకం, క్రీస్తు పూర్వం ప్రారంభమైందని సీఎస్ఐ చర్చి డివిజనల్ చైర్మన్ రెవ.హెచ్ వేదనాయకం, రెవ.జాన్‌వెస్లీ అన్నారు. బుధవారం మంత్రాలయం, మాధవరం, రచ్చుమర్రి, మాలపల్లి, చెట్నహల్లి, కల్లుదేవకుంట, సూగూరు, బూదూరు, తిమ్మాపురం గ్రామాల్లో కొత్త సంవత్సర వేడుకలను చర్చిల్లో క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి కొవ్వొత్తులు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న పాస్టర్లు మాట్లాడుతూ యేసు మార్గంలో ప్రతి ఒక్కరు నడిచి సమస్త మానవాళికి సామరస్యం, ప్రశాంతత, ప్రపంచ శాంతి కలగాలన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు ఎస్‌డీ రాజన్న, యేసయ్యరాజు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ



భక్తిగీతాలు ఆలపిస్తున్న భక్తులు

ఎమ్మిగనూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శిల్పా కాలనీలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం మల్లి స్వామి ఆధ్వర్యంలో పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న 18మెట్లను అలంకరించి దీపాలు వెలిగించి పూజలుచేశారు. అలాగే స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అయ్యప్ప స్వామిని స్మరిస్తూ భక్తి పాటలు ఆలపించారు. పడి పూజల్లో పాల్గొనేందుకు భక్తులు తరలిరావటంతో ఆలయం కిక్కిరిసింది. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించారు.

రేపు జాబ్ మేళా

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతి నుంచి ఏదైనా డిగ్రీ, పీజీ చదివి, 18-35 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అర్హులన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు విద్యార్హత పత్రాలు జిరాక్స్ ఆధార్ కార్డు, రెండు ఫొటోలతో హాజరుకావాలని కోరారు.

పేద విద్యార్థులకు గ్రామీణ బ్యాంకు చేయూత

మంత్రాలయం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పేద విద్యార్థులకు చేయూతనందించింది. మంత్రాలయం బ్రాంచ్ మేనేజర్ సత్యజయకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్, కీర్తన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 7, 8, 9 తరగతుల విద్యార్థులకు ప్రగతి విద్యాజ్యోతి పథకం కింద రూ.5వేల ప్రకారం ముగ్గురుకి స్కాలర్‌షిప్పులను అందజేశారు. కార్యక్రమంలో క్యాషియర్ శ్వేత, లక్ష్మయ్య, శేఖర్, రాఘవేంద్రరెడ్డి, నరేష్, రవితేజ, యేసు పాల్గొన్నారు.







ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని పూలమాలలతో సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కౌతాళం మండల నాయకులు, టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, ఆయన సోదరులను గజమాలతో సన్మానిస్తున్న కార్యకర్తలు

అంబరాన్నంటిన సంబరాలు

- కళకళలాడిన ఎమ్మెల్యే, నాయకుల గృహాలు
- ఎమ్మెల్యే బీవీకి శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు

ఎమ్మిగనూరు , జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. మంగళవారం అర్ధరాత్రి 12గంటలు దాటిన నుంచే యువకులు కేక్‌లు కట్‌చేసి 2025కు స్వాగతం పలుకుతూ సంబరాలు చేసుకున్నారు. అలాగే బుధవారం ఉదయం నుంచే పట్టణంలోని రాజకీయ నాయకుల ఇళ్లకు ఆయా పార్టీల కార్యకర్తలు క్యూ కట్టారు. ప్రధానంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఇంటి దగ్గరకు టీడీపీ శ్రేణులు తరలివచ్చారు. శుభాకాంక్షలు చెప్పేందుకు పోటీ పడ్డారు. నందవరం, నాగలదిన్నె, గోనెగండ్ల, ఎమ్మిగనూరు పట్టణంలోని నాయకులు ప్రత్యేకంగా తయారు చేసిన గజమాలలతో ఎమ్మెల్యేను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డి, ఆయన తనయుడు దివాకర్‌రెడ్డి, సోదరుడు శ్రీనివాసరెడ్డిలకు మంత్రాలయం నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచేగాక ఎమ్మిగనూరు పట్టణం, మండలంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు తరలివచ్చి పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శిల్పా ఎస్టేట్‌లో వైసీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ బుట్టారేణుక భర్త బుట్టా నీలకంఠను పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వీరశైవలింగాయత్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు వై. రుద్రగౌడు, వై.పురుషోత్తంగౌడులను వైసీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి పూలమాలలతో సన్మానించారు. జనసేనా నాయకురాలు రేఖాగౌడు, చల్లావరుణ్, బీజేపీ నాయకులు నరసింహులు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాశింవలి, ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జి లక్ష్మీనారాయణరెడ్డి, టీడీపీ బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి మాచాని సోమనాథ్‌లను ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎర్రకోటలో వైసీపీ సీనియర్ నాయకులు జగన్మోహన్‌రెడ్డిని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు మండలంలోని కడివెళ్ల, కందనాతి, మసీదుపురం, సిరాలదొడ్డి, రాళ్లదొడ్డి, కడిమెట్ల, కె.తిమ్మాపురం, దైవందిన్నె తదితర గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ శేషఫణి, డీఎస్పీ ఉపేంద్ర బాబు, సీఐలు శ్రీనివాసులు, బీవీ మధుసూదన్‌రావు, ఎస్‌ఐలు నాయక్, కె.శ్రీనివాసులను ప్రజలు, ఆయా పార్టీల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కౌతాళం: మండలంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దలు, పిల్లలు అన్న తేడా లేకుండా ఉదయం కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యంగా టీడీపీ పార్టీ కార్యకర్తలు తమ నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచుకున్నారు. కౌతాళంలో తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, ఉరకుంద ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ కోట్రేష్‌గౌడ్ తమ కార్యకర్తలతో కలిసి ఎమ్మిగనూరులో పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి నివాసానికి వెళ్లి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తల సమక్షంలో కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కుంబళనూరు గ్రామ సర్పంచ్ వీరేష్, నాయకులు కురుగోడు, డమ్ములదిన్నె రమేష్‌గౌడ్, బాపురం వెంకటరెడ్డి, కుంటనహల్ దొడ్డనగౌడ్, సిద్దు, రాజబాబు, కౌతాళం సాగునీటి సంఘం అధ్యక్షుడు డింగి రఘురాం, కుంబళనూరు వీరన్నగౌడ్, బసవ, పింజారీ బాబు, గుండు, సోమన్న ఉన్నారు.

నందవరం: మండల కేంద్రమైన నందవరంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాదవరావుకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని మిట్టాసోమాపురం, గురుజాల ఎంపీటీసీ లక్ష్మీ, వీరేష్, నాగలదిన్నెలో తిమ్మప్ప, మునాఫ్, ఉరుకుంద, మాచాపురం విజయ్, మంచయ్య, చిన్నకొత్తిలి బ్రహ్మానందరెడ్డి, పూలచింత నుంచి మైనార్టీ నాయకుడు షరీఫ్, నందవరం నుంచి వందలాది మంది నాయకులతో పాటు, కార్యకర్తలు పాల్గొని దేశాయికి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రాలయం: మంత్రాలయంలో కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి నివాసమైన మాధవరంలో రాఘవేంద్రరెడ్డితో పాటు ఆయన సోదరులు రఘునాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్ రెడ్డి, రాజారెడ్డిలకు రచ్చుమర్రి నుంచి తెచ్చిన రెండు పెద్ద గజమాలలు క్రేన్‌తో తెచ్చి సన్మానించారు. అదే విధంగా ఎమ్మిగనూరులో టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డికి మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు పూలవర్షం కురిపించారు. అదేవిధంగా జనసేన మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి బి.లక్ష్మన్న ఇంటి వద్ద కేక్ కట్ చేశారు. డ్రమ్స్, టపాకాయల శబ్దాలతో నాయకుల ఇళ్ల వద్ద సందడితో పండుగ వాతావరణం నెలకొంది. మంత్రాలయం నుంచి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, విజయరామిరెడ్డిలు భారీ కేక్ తీసుకెళ్లి తిక్కారెడ్డితో కట్ చేయించారు. రాఘవేంద్రరెడ్డి, తిక్కారెడ్డి, లక్ష్మన్నలకు వేర్వేరుగా పూలమాలలు వేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రాలయం నియోజకవర్గంలోని సీఐలు, ఎస్‌ఐలు, అధికారులు, మండల స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, పల్లెపాడు రామిరెడ్డి, కోట్రేష్‌గౌడు, చెన్నబసప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.

గోనెగండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి పలు రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, విద్యార్థులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టీడీపీ, వైసీపీ నాయకుల గృహాలు కార్యకర్తలచే కిక్కిరిసిపోయాయి. తమ నాయకులు ఉన్న పట్టణాలకు కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో బయలు దేరారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఇంటి వెళ్లి టీడీపీ కార్యకర్తలు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఇంటి దగ్గరకు వెళ్లి గోనెగండ్ల టీడీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గోనెగండ్ల ఎంపీపీ నసూరుద్దీన్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు బందేనవాజ్ 2025 కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతులకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వైసీపీ నాయకులు ప్రమోద్‌కుమార్‌రెడ్డితో కేక్ కట్ చేయించారు. గోనెగండ్ల సీఐ గంగాధర్‌కు సిబ్బంది ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దకడుబూరు: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ఉదయం నుంచే ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు అధినేతలను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దకడుబూరు టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి నవరమాకాంతరెడ్డి, వైసీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డిల ఇళ్లకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



నందవరంలో దేశాయి మాధవరావుకు శుభాకాంక్షలు తెలుపున్న టీడీపీ నాయకులు



వైసీపీ నాయకుడు రుద్రగౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు



ఎమ్మిగనూరులోని టీబీపీ కాలనీలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఇంటి దగ్గర టీడీపీ శ్రేణుల సందడి



నరవ రమాకాంతరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు







మంత్రాలయంలో జనసేన ఇన్‌చార్జి లక్ష్మన్నకు కేక్ తినిపిస్తున్న కార్యకర్తలు, గోనెగండ్ల సీఐకి కేక్ తినిపిస్తున్న సిబ్బంది, ఎమ్మిగనూరులో వైసీపీ నాయకుడిని సన్మానిస్తున్న నాయకులు

ప్రైవేటు లాడ్జిల ధరలకు రెక్కలు

- గంటకో రేటు.. రూ.400ల రూము రూ.12వేలు
- భక్తుల నుంచి నిలువుదోపిడీ

మంత్రాలయం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి సన్నిధానంలో కొత్త సంవత్సరం మొదటిరోజును గడుపుదామనుకున్న భక్తులకు ప్రైవేటు లాడ్జిల యజమానులు నిలువుదోపిడీకి గురి చేశారు. రూ.400లు అద్దె ఉన్న గదిని ఏకంగా రూ.12వేలు పెంచి భక్తుల నుంచి ముక్కు పిండి వసూలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి బుధవారం రాత్రి వరకు భక్తుల రద్దీని ఆసరాగా చేసుకున్న ప్రైవేటు లాడ్జిల యజమానులు అమాంతరంగా రేట్లను పెంచేశారు. ఇంత ఎక్కువ డబ్బులు చెల్లించలేని సాధారణ భక్తులు మధ్వమార్గ్ కారిడార్‌లో పిల్లాపాపలను తల్లిదండ్రులు వణుకుతూ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కొంత మంది ఇళ్లను సైతం లాడ్జిలుగా మార్చేసి సొమ్ము చేసుకున్నారు. ఉన్న ఇంట్లోనే స్నానానికి రూ.200ల ప్రకారం ఇవ్వడం మొదలు పెట్టారు. మరికొందరు ఎమ్మిగనూరు, ఆదోని, రాయచూరు, కర్నూలులో గదులను అద్దెకు తీసుకుని తెల్లవారుజామున వచ్చి రాఘవేంద్రస్వామిని దర్శించుకుని వెళ్లారు. అధికారులు స్పందించి మంత్రాలయంలో భక్తులకు అందుబాటులో ఉండే విధంగా ధరలను సవరించాలని కోరుతున్నారు.



మధ్వమార్గ్ కారిడార్

రోడ్డు ప్రమాదంలో టీడీపీ కార్యకర్త దుర్మరణం



బోయ వీరేష్(ఫైల్)

పెద్దకడుబూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో టీడీపీ కార్యకర్త దుర్మరణం చెందాడు. ఈ ఘటన 167 ఆదోని జాతీయ రహదారిపై హనుమాపురం సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మిగనూరు మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బోయ వీరేష్(36) ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వచ్చాడు. ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు చెప్పి ద్విచక్రవాహనంపై గ్రామానికి వెళ్తుండగా హనుమాపురం గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వీరేష్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. పెద్దకడుబూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్య బోయ పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో భార్య, పిల్లలు రోదినస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. కాగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వీరేష్ కుటుంబ సభ్యులకు టీడీపీ మండల నాయకులు మల్లికార్జున, బనవాసి అయ్యాళప్పలు సంతాపం తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సీఐ గంగాధర్



గోనెగండ్ల, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఇటీవల సైబర్ నేరాలు అధికమైనట్లు గోనెగండ్ల సీఐ గంగాధర్ అన్నారు. ప్రజలు ప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం సీఐ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

ప్రశ్న: సైబర్ నేరాలు ఇటీవల కాలంలో పెరగడానికి కారణాలు ఏమిటి?

జవాబు: ఇటీవల పెరిగిన టెక్నాలజీని సైబర్ నేరగాళ్లు వాడుకోవడం, ప్రజలు వాటిని నమ్మి మోసపోవడం కారణంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ప్రశ్న: ప్రజలను మోసం చేయడానికి ఇటీవల ఎలాంటి కాల్స్ వస్తున్నాయి?

జవాబు: ప్రజలను భయపెట్టేవిధంగా ఇటీవల సైబర్ నేరగాళ్ల దాడులు ఎక్కువయ్యాయి. కస్టమ్స్, సీబీఐ, ఈడీ, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో వంటి సంస్థల నుంచి మాట్లాడుతున్నట్లు ఫోన్ చేసి ప్రజలను భయపెడుతున్నారు. అలా ఎవరైనా ఫోన్ చేస్తే అనుమానించాల్సిందే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

ప్రశ్న: ఇటీవల డిజిటల్ అరెస్టు అంటు కొత్త బెదిరింపులు వస్తున్నాయి?

జవాబు: డిజిటల్ అరెస్టులు అంటూ బెదిరించడం, పార్సిళ్లలో మారకద్రవ్యాలు ఉన్నాయంటూ బెదిరింపులు వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడవద్దు. ఈలాంటి బెదిరింపు కాల్స్ వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని గుర్తు తెలియని నెంబర్ల నుంచి వీడియో కాల్స్‌కు స్పందించవద్దు. మీ బ్యాంక్ ఖాతానెంబర్ వివరాలు ఎవ్వరికి చెప్పవద్దు.

ప్రశ్న: సైబర్ నేరగాళ్ల బెదిరిస్తే ఎలా స్పందించాలి?

జవాబు: సైబర్ నేరగాళ్ల బెదిరిస్తే బాధితులు 1930 టోల్ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. అలాగే స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేయవచ్చు. చోరీ అయిన సొత్తును పోలీసులు రాబట్టకలుగుతున్నారు కానీ, సైబర్ నేరాల్లో పోయిన సొత్తును రాబట్టడం కష్టంగా మారింది.